అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత ప్రమాణ స్వీకారం

- మంత్రులుగా మరో నలుగురు ప్రమాణం
- హాజరైన ప్రధాని మోడీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్

గువాహటి : అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ ,కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అస్సాంలో వరుసగా రెండోసారి సిఎం పదవిని చేపట్టిన తొలి బీజేపీ నేతగా హిమంత నిలిచారు. ఆయనతోపాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. అస్సాంలో ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించింది. 126 మంది సభ్యుల అసెంబ్లీలో ఎన్డీయేకు 102 మంది సభ్యుల బలముంది. బీజేపీ ఒక్కటే 82 సీట్లు గెల్చుకోగా, దాని కూటమి భాగస్వాములైన ఎజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీయే రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

సీఎం ప్రమాణ స్వీకారం వేళ.. తూటాలతో వ్యక్తి అరెస్ట్

ఖానాపారాలో వెటర్నీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్టు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా, అతడి వద్ద తూటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బిసిస్ట పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోడీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం.

నేటి నుంచి ట్రంప్ చైనా పర్యటన

3 'టి'అజెండాతో జిన్‌పింగ్‌తో చర్చలు

ట్రంప్, జి జిన్‌పింగ్ (ఫైల్ ఫోటో)

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ బుధవారం నుంచి మూడు రోజుల పాటు చైనాలో పర్యటించనున్నారు. ప్రస్తుత ప్రపంచ స్థాయి ఉద్రిక్తతల దశలో ట్రంప్ చైనా సందర్శన కీలక పరిణామం అయింది. ఈ నెల 13 న ట్రంప్ చైనాకు వస్తున్నారని అధికార వర్గాలు నిర్ధారించాయి,. పది సంవత్సరాల వ్యవధి తరువాత ట్రంప్ తాము తరచూ తగవుకు దిగే చైనాకు వస్తున్నారు. మూడు టి లు టెహ్రాన్, తైవాన్, ట్రేడ్ అంశాలతో వచ్చే ట్రంప్ బీజింగ్‌లో చైనా అధినేత జి జిన్‌పింగ్‌తో ముఖాముఖీ సమావేశం కానున్నారు. జిన్‌పింగ్‌ను ట్రంప్ ఇటీవలే గుడ్ , స్మార్ట్ అని పొగిడారు. తనకు చైనా నేతతో మంచి సంబందాలు ఉన్నాయని తెలిపారు. చైనాతో ఆదరణీయ వ్యాఖ్యలతో ట్రంప్ జిన్‌పింగ్‌తో శిఖరాగ్ర సదస్సుకు దిగుతారు. ట్రంప్ ఇటీవలి కాలంలో తమ సైనిక ఆర్థిక చర్యలతో ప్రపంచ వ్యాప్తంగా దౌత్యపరమైన తీవ్ర పరిణామాలను తీసుకువస్తున్న దశలో ట్రంప్ పర్యటనకు ప్రాదాన్యత ఏర్పడింది. ప్రత్యేకించి మధ్య ప్రాచ్యంలో రగులుకున్న వాతావరణం ప్రస్తుతానికి సద్దుమణిగినా ఇప్పటికీ శాశ్వత శాంతి నెలకొనకపోవడం పలు ప్రశ్నలకు దారితీసింది. ట్రంప్, జిన్‌పింగ్ చర్చలలో ప్రధానంగా ప్రత్యేకించి ఇరాన్ వైఖరి ప్రస్తావనకు రానుంది. హర్మూజ్ రీ ఓపెన్, శాంతి ఒప్పందం ఖరారులో చైనా సహకారం కోసం చాలా రోజులుగా యత్నించినా ముందడుగు వేయలేకపోయారు. ఈ దశలోనే ఆయన చైనా పర్యటన సాగనుంది. ట్రంప్ చైనా పర్యటన ఇప్పుడు అంతర్జాతీయంగా ఆయన బలహీన పరిస్థితిని తెలియచేస్తుందని హాంగ్‌కాంగ్ యూనివర్శిటీలో చైనా పాలసీ విశ్లేషకులు అలెజంద్రో రెయెస్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు చైనా అవసరం అమెరికాకు ఉంది. అమెరికా అవసరం చైనాకు లేదని విశ్లేషించారు.

పాక్‌లో రహస్యంగా ఇరాన్ సైనిక విమానాల పార్కింగ్

ఇస్లామాబాద్ : ఇరాన్ సైనిక విమానాలను తమ ఎయిర్ ఫీల్డ్‌ల్లో నిలిపి ఉంచేందుకు పాక్ రహస్యంగా అనుమతించిందని అమెరికా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ సైనిక ఆస్తులతో సహా అనేక విమానాలు రావల్పిండి లోని పాక్ ఆర్మీ ప్రధాన కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న నూర్‌ఖాన్‌ఎయిర్‌బేస్‌లో నిలిపి ఉంచినట్టు వెల్లడించాయి. లాక్‌హీడ్ సి –130 హెర్క్యులస్ రవాణా విమానం , ఇరాన్ వైమానిక దళానికి చెందిన ఆర్‌సీ –130తో సహా పలు విమానాలు ఇక్కడ ఉన్నట్టు తెలుస్తోంది. అమెరికా దాడుల నుంచి తమ వైమానిక సైనిక ఆస్తులను రక్షించుకోవడంలో భాగంగా ఇరాన్ ఇలా చేసి ఉండవచ్చని ఆ కథనాలు పేర్కొన్నాయి.

దీంతోపాటు టెహ్రాన్‌కు చెందిన ఓ పౌర విమానాన్ని కూడా అఫ్గానిస్థాన్‌లో నిలిపి ఉంచినట్టు వెల్లడించాయి. అయితే పాక్ సీనియర్ అధికారి ఈ కథనాలను ఖండించారు. ఘర్షణ ప్రారంభం కావడానికి ముందు మహాన్ ఎయిర్‌కు చెందిన ఒక ఇరాన్ పౌర విమానం కాబూల్‌లో దిగిందని అఫ్గాన్ పౌర విమానయాన అధికారి తెలిపారు. ఘర్షణల కారణంగా ఇరాన్ తన గగనతలాన్ని మూసివేసిన నేపథ్యంలో అది అక్కడే ఉండిపోయిందన్నారు. అఫ్గాన్‌లో ఇరాన్ విమానాలు ఉన్నాయనే వార్తలను తాలిబన్ ప్రధాన ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తోసిపుచ్చారు.

సోనియా నివాసంలో సందడి

కేరళ సిఎం ఎంపిక తుది దశకు

న్యూఢిల్లీ : కేరళలో కాంగ్రెస్ సారథ్య కూటమి గెలిచినా ఇప్పటీకీ ముఖ్యమంత్రి ఎవరు ? అనేది చిక్కుముడిగా మారింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం కెపిసిసి మాజీ అధ్యక్షులు మురళీధరన్‌తో చాలా సేపు సమావేశం అయ్యారు. తరువాత పలువురు పార్టీ నేతలతో కూడా భేటీ అయ్యారు. వెంటనే నాయకుడిని ఎంపిక చేయాలని ఈ సందర్భంగా రాహుల్ నిర్ణయించినట్లు వెల్లడైంది. మంగళవారం రాత్రి కానీ, బుధవారం ఉదయం కానీ ముఖ్యమంత్రి పేరును ప్రకటించే అవకాశం ఉంది.పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే బెంగళూరు నుంచి ఢిల్లీకి చేరుకోగానే కేరళ విషయంపై తుది నిర్ణయం తీసుకునే వీలుంది. సిఎంగా ఒకరిని ఎంపిక చేసిన తరువాత విషయాన్ని మేడం సోనియా గాంధీతో మాట్లాడి రాహుల్, ఖర్గే తుది నిర్ణయం ప్రకటిస్తారని మురళీధరన్ తెలిపారు. కేరళలోయుడిఎఫ్ ఘన విజయం సాధించింది.

ముళ్ల తీగలకు భయపడేది లేదు

సరిహద్దుల్లో కంచెపై బంగ్లాదేశ్

ఢాకా:భారత్–బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయిస్తూ పశ్చిమబెంగాల్‌లోని నూతన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై తాజాగా బంగ్లాదేశ్‌స్పందించింది. ముళ్ల తీగలకు ఢాకా భయపడదని ఆ దేశ విదేశాంగ శాఖ సలహాదారు ఎం.హెచ్. కబీర్ వ్యాఖ్యానించారు. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కబీర్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అవసరమైనప్పుడు భారత్‌తో చర్చలు జరుపుతామని వెల్లడించారు. బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం చేసిన ఎన్నికల వాగ్దానాలను తాము గమనిస్తున్నామన్నారు. భారత్ అంతర్గత రాజకీయాల్లో తాము జోక్యం చేసుకోవాలనుకోవడం లేదన్నారు. తమ సంబంధాలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వంతో ఉంటాయన్నారు. ప్రస్తుతం సవాళ్లు ఉన్నప్పటికీ ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇరు దేశాల నాయకత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదిలా ఉండగా అధికారం లోకి వచ్చిన తర్వాత 45 రోజుల్లో బంగ్లాదేశ్ వెంబడి ఉన్న సరిహద్దుల్లో కంచె నిర్మాణం చేపడతామని బీజేపీ ఎన్నికల్లో బలంగా ప్రచారం చేసింది. ఆ దిశగా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలో జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కంచె నిర్మాణం కోసం బీఎస్ఎఫ్‌కు భూమిని కేటాయించారు. 45 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

సువేందు పిఎ హత్యపై సిబిఐ దర్యాప్తు

సిట్ ఏర్పాటు.. ముగ్గురు అరెస్టు

కోల్‌కతా : బెంగాల్‌లో ఎన్నికల ఫలితాల తరువాత జరిగిన చంద్రనాథ్ రథ్ హత్య ఉదంతంపై పిబిఐ దర్యాప్తు జరుపుతుంది. ముఖ్యమంత్రి సువేందుకు చంద్రకాంత్ అత్యంత సన్నిహితులు. ఈ హత్య కేసు దర్యాప్తును చేపట్టాల్సిందని రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి విజ్ఞప్తి చేసింది,. ఈ మేరకు దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగింది. ముందుగా ఈ విషయంపై ఢిల్లీ క్రైంబ్రాంచ్ డిఐజి ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ బృందం సిబిఐకి అందించే నివేదిక ఆధారంగా తరువాతి చర్యలు ఉంటాయి. రాజకీయ కక్షలతోనే సువేందు సహాయకుడిని దారుణంగా హత్య చేశారని, ఇదంతా టిఎంసి గూండాల పని అని బిజెపి నేతలు మండిపడుతున్నారు. ఈ హత్య కేసులో పశ్చిమ బెంగాల్ పోలీసులు సోమవారం ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో కలిపి ముగ్గురిని అరెస్టు చేసి, విచారిస్తున్నారు. ఎన్నికల ఫలితాల తరువాత రెండు రోజులకు రథ్‌ను మధ్యామ్‌గ్రామ్‌లో రివ్వాల్వర్‌తో కాల్చి చంపారు.

లొంగిపోయిన మరో మావో నేత

- భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు నరహరి
- 'అన్నా లొంగిపో..' అంటూ గతంలో కథనం ప్రచురించిన 'మన తెలంగాణ'

మన తెలంగాణ/కాజీపేట: మావోయిస్టు పార్టీకి భారీ షాక్ తగిలింది. కేంద్ర కమిటీ సభ్యుడు నరహరి అలియాస్ సంతోష్ తన భార్యతో కలిసి మంగళవారం తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. నాలుగు దశాబ్దాలుగా అడవుల్లో గెరిల్లా పోరాటం నడిపిన అగ్రనేత నరేందర్ కావడం మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతున్నది. కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన నరహరి విద్యార్థి దశలోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. సాధారణ కార్యకర్తగా మొదలైన ఆయన ప్రయాణం క్రమంగా కేంద్రకమిటీ స్థాయికి చేరింది. జార్ఖండ్ ఈస్ట్ రీజినల్ బ్యూరో టెక్నికల్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వహించినట్లు సమాచారం. ఆయన భార్య కూడా పార్టీలో ముఖ్య బాధ్యతల్లో ఉన్నారు. ఇటీవల జార్ఖండ్ సరండా అడవుల్లో భద్రత బలగాలు ముమ్మర కూంబింగ్ చేపట్టాయి. పొలిట్ బ్యూరో సభ్యుడు మిసిర్ బెస్రాను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఆపరేషన్లతో మావోయిస్టు శ్రేణులపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఇదే సమయంలో ఆరోగ్య సమస్యలు వెంటాడుతుండటంతో నరహరి దంపతులు లొంగుబాటు నిర్ణయ తీసుకున్నట్లు తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీ సిద్ధాంతకర్తల్లో, వ్యూహకర్తల్లో ఒకరిగా పేరున్న నరహరి లొంగిపోవడం తెలంగాణ, జార్ఖండ్ ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 'అన్నా లొంగిపో..' అంటూ కుటుంబసభ్యులు చేసిన భావోద్వేగ విజ్ఞప్తిని 'మన తెలంగాణ' పత్రిక ప్రత్యేక కథనంగా ప్రచురించింది. ఈ కథనం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తాజాగా పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచలనమైంది.

సనాతన ధర్మం పనికిరానిది

తమిళనాడు అసెంబ్లీలో ఉదయనిధి వ్యాఖ్య

చెన్నై: డిఎంకె నేత, మాజీ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సనాతన ధర్మం ప్రజలను మతం పేరిట విభజిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు స్టాలిన్ కుమారుడు అయిన ఉదయనిధి . 2023 సెప్టెంబర్‌లో లో కూడా సనాతన ధర్మంపై ఇదే వ్యాఖ్యలు చేసి, పలు తీవ్రస్థాయి విమర్శలకు గురి అయ్యారు. తమిళనాడు అసెంబ్లీలో ఉదయనిధి స్టాలిన్ తొలిసారిగా ప్రతిపక్ష నేత హోదాలో ప్రసంగించారు. సనాతన ధర్మం అనేక అనర్థాలకు దారితీస్తోందని, విభేదాలను పెంచుతోందని, తమిళనాడులో ఈ వాదాన్ని తలెత్తనిచ్చేది లేదని ఉద్వేగభరితంగా తెలిపారు. తమిళ గీతానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తొలి ప్రాధాన్యత ఉండాల్సిందేనని, అతి క్రమణను సహించేది లేదని స్పష్టం చేశారు. తమిళనాడులో అదికారిక లేదా ఏ ఇతర కార్యక్రమాల్లో అయిన జాతీయ గీతానికి ముందుగానే తమిళ తాయ్ వజతూ గీతాలాపనం ఉండాల్సిందే అన్నారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఏ అధికారిక కార్యక్రమంలో అయినా, ఇతర చోట్ల అయినా ముందు వందేమాతరం తరువాత జనగణమన తరువాతనే వేరే గీతాలను ఆలాపించాల్సి ఉంటుందని అధికారిక ఉత్తర్వులతో నోటిఫికేషన్ వెలువరించింది. విజయ్ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం దశలో జరిగిన ఘటనను ఆయన ప్రస్తావించారు. ఇది తొలి పొరపాటు అనుకుంటున్నామని, ఇకపై ఇటువంటివి జరగడానికి వీల్లేదని సిఎం విజయ్‌కు చురకలు పెట్టారు.

బెంగాల్‌లో కేంద్రం చోర్‌బజార్

నియామకాలపై రాహుల్ మండిపాటు

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో బిజెపి , ఎన్నికల సంఘం సంయుక్తంగా ఇప్పుడు ఏకంగా చోర్ బజార్ ఏర్పాటు చేశాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. రాష్ట్రంలో అధికారం మారిన తరువాత ఇప్పుడు జరిగిన ఉన్నత స్థాయి నియామకాలపై రాహుల్ మంగళవారం స్పందించారు. ఇంతకు ముందు దొంగకు కొరడా దెబ్బలు ఉండేవి. ఇప్పుడు ఇక్కడ పద్ధతి మారినట్లుందని ఆయన స్పందించారు. ఎంత పెద్ద చోరీ చేస్తే అంత పెద్ద నజరానా అనే బాపతుగా వ్యవహారం మారిందని తెలిపారు. బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా మాజీ సిఇసి మనోజ్ అగర్వాల్‌ను నియమించారు. ఇక ఇంతకు ముందు సర్ నిర్వాహకుడుగా ఉన్న సుబ్రతా గుప్తాను ముఖ్యమంత్రి సువేందుకు ప్రధాన సలహాదారు చేశారు. ఇది బెంగాల్‌లో వీరు ఓట్ల చోరీని విజయవంతం చేసినందుకు దక్కించుకున్న ప్రతిఫలం అని రాహుల్ సామాజిక మాధ్యమంతో తెలిపారు. ఇప్పుడు కథ అంతా కూడా బిజెపిఇసి చోర్ బజార్ , పవర్ లూటీ అయిందని విమర్శించారు. సర్ ద్వారా లక్షల ఓట్లను తొలిగించడంలో పావు కదిపిన అధికారిని ఇప్పుడు సిఎం ఏకంగా తన సలహాదారుడిగా పెట్టుకుని , ఆయన పట్ల ఉదారభావం ప్రదర్శించారని వ్యాఖ్యానించారు.

డిజిటల్ విధానంలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు

రెండు మూడు రోజుల్లో సమన్వయ కమిటీల నియామకం

మనతెలంగాణ/హైదరాబాద్ : బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదును డిజిటల్ విధానంలో జరపాలని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్(ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు, ఓటర్ లిస్టు సవరణ తదితర కార్యాచరణ మొత్తం డిజిటల్ ప్రక్రియలో జరుపుతున్న నేపథ్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కూడా డిజిటల్ పద్ధతిలో జరపాలని నిర్ణయించారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అధ్యక్షతన మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో పార్టీ ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సీనియర్ నేతలు హరీష్‌రావు, మధుసూదనాచారి, జీవన్‌రెడ్డి, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు ఆరు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి సమావేశం నిర్ణయాలు తీసుకున్నది. ప్రతి నియోజకవర్గానికి, రాష్ట్ర కమిటీ నుండి సభ్యత్వ సమన్వయ కర్తను నియమించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రతీ మండలానికి, మున్సిపల్ బాడీల వారీగా, సభ్యత్వ నమోదు కార్యక్రమం సజావుగా నిర్వహించడానికి, సభ్యత్వ సమన్వయ కమిటీలను రెండు మూడు రోజుల్లో నియమించాలని నిర్ణయించారు.

సభ్యత్వ నమోదుకు నియమితులైన ఇంఛార్జీలు

ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు...తక్కళ్లపల్లి రవీందర్ రావు, ఎంఎల్సి, ప్రధాన కార్యదర్శి జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాలు ...జీవన్ రెడ్డి, మాజీ మంత్రి, ప్రధాన కార్యదర్శి ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలు.. సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి, ప్రధాన కార్యదర్శి జనగాం, హనుమకొండ, వరంగల్ జిల్లాలు.. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంఎల్ఏ, ప్రధాన కార్యదర్శి. మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాలు... గ్యాదరి బాలమల్లు, ప్రధాన కార్యదర్శి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు...గంగాధర్ గౌడ్ మాజీ ఎంఎల్సి, ప్రధాన కార్యదర్శి. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలు.. నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ ఎంఎల్సి, ప్రధాన కార్యదర్శి.ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలు .. రావుల శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శివికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు... సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలు.. మహమూద్ అలీ, మాజీ మంత్రిగద్వాల్,నాగర్‌కర్నూల్,వనపర్తి జిల్లాలు. ..మెట్టు శ్రీనివాస్, కార్యదర్శిమేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి జిల్లాలు... పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంఎల్సి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్హైదరాబాద్ జిల్లా... తలసాని శ్రీనివాస్ యాదవ్, నల్గొండ, సూర్యాపేటకు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్.

ఫారం నెం. URC-2

రూల్-XXI యొక్క పార్ట్-I క్రింద రిజిస్ట్రేషన్ గురించి తెలియజేస్తూ ప్రకటన
(కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 374 (బి) మరియు కంపెనీల (రిజిస్ట్రార్ చేయుటకు అధికారం గల) రూల్స్, 2014లోని రూల్ 4(1)కు అనుసరిస్తూ).

1. ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా కంపెనీల చట్టము, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్‌సెక్షన్ (2) అనుసరిస్తూ ఖ్యాతి కల్చర్ క్రియేటివ్ ఎల్ఎలపి (LLPIN: ABB-0609), లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్ చేర్పు ద్వారా లిమిటెడ్ కంపెనీగా కంపెనీల చట్టం 2013 లోని రూల్స్ XXIలోని పార్ట్-I క్రింద నమోదు కావడానికి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ వద్ద దరఖాస్తు చేసుకుంది.
2. సంస్కృతి, కళలు, వారసత్వం మరియు భారతీయ విజ్ఞాన వ్యవస్థల (IKS) రంగాలలో కన్సల్టెన్సీ, సలహా, పరిశోధన మరియు వ్యూహాత్మక సేవలను అందించడం, విధాన రూపకల్పన, వాటాదారుల భాగస్వామ్యం మరియు అమలుకు మద్దతు ఇవ్వడం; డిజిటల్ మరియు సాంప్రదాయ వేదికల అంతటా కంటెంట్, సృజనాత్మక రచనలు మరియు విజ్ఞాన వనరులను సృష్టించడం, అభివృద్ధి చేయడం, ప్రచురించడం, ఉత్పత్తి చేయడం, పంపిణీ చేయడం మరియు వాణి ద్వారా ఆదాయం సంపాదించడం; మరియు సంస్థలు, సంఘాలు మరియు ఇతర వాటాదారుల కోసం శిక్షణ, వర్క్‌షాప్‌లు, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను రూపొందించి, అందించడం, అలాగే పాఠ్య ప్రణాళికలు మరియు విద్యా విషయాలను వాణిజ్య ప్రాతిపదికన అభివృద్ధి చేయడం, లైసెన్స్ ఇవ్వడం మరియు పంపిణీ చేయడం ఈ కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ఫ్లాట్ నెం. 901, జి బ్లాక్, అపర్ణా సరోవర్, కంచ, గచ్చిబౌలి, సత్యగంధ్ర, హైదరాబాద్, శేరిలింగంపల్లి, తెలంగాణ, ఇండియా, 500046 వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేసుకొనవచ్చును.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాలను దాని రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద కంపెనీకి కాపీని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 21 రోజులలోపు, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్‌ఐ పోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్ – 500068, తెలంగాణ వద్ద గల ROC, హైదరాబాద్ వారికి మరియు ROC CRC, IICA, మానెసర్, ప్లాట్ నెం. 6, 7 & 8 సెక్టార్-5, IMT మానెసర్, గురుగావ్ వారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవచ్చని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

దరఖాస్తుదారు పేరు :
ఖ్యాతి కల్చర్ క్రియేటివ్ ఎల్ఎలపి
తేది: 13 మే, 2026

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా.

రీజనల్ ఆఫీస్-మొదటి అంతస్తు, ప్లాట్ నెం. 50, రోడ్ నెం. 3, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-73
ఫోన్: 040-23732076/71/72
ఇ-మెయిల్: hyderabad.ro@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.bank.in
CIN: L85110KA1924PLC001128

నివరణ

(1) శ్రీ పాదిల సూర్య నారాయణ ప్రస్తుతం మరణించినారు ప్రతినిధిగా అతని చట్టబద్ధవారసులు ఎ) శ్రీమతి పాదిల రాజేశ్వరి, బి) శ్రీ పాదిల మురళి కృష్ణ, (2) శ్రీమతి పాదిల రాజేశ్వరి, భర్త శ్రీ పాదిల సూర్య నారాయణ, (3) శ్రీ పాదిల మురళి కృష్ణ, తండ్రి శ్రీ పాదిల సూర్య నారాయణ, అందరి క్ర.సంలు. (1),(2) & (3) ల చిరునామా: ఇంటి నెం. 8/2/45/403, మారుతీ కాప్రియల్, మారుతీ నగర్, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ–500079.
మేడమ్/సర్,
విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన డిమాండ్ నోటీసు: RO/HYD/OW/1914/ తేది: 07-03-2026.
పైన తెలిపిన డిమాండ్ నోటీసును రిఫర్ చేస్తూ, పేరా నెం. 1 క్రింద ఖాతాలోని సంబంధిత వివరములను పొరపాటుగా తెలియజేసినారు. కావున దానిని పేరా నెం. 1 క్రింద ఖాతాలోని సంబంధిత వివరములను క్రింది వాటితో భావించవలెను.
• PS - TL ఖాతా నెం. 6647001800004701 క్రింద మీలోని నెం. (1) శ్రీ పాదిల సూర్యనారాయణ (మరణించినందున ప్రతినిధులుగా చట్టబద్ధవారసులు అనగా మీలోని నెం. (2) మరియు మీలోని నెంలు (3)లు) ప్రధాన ఖాతాలలో మీలోని నెం. (2) శ్రీమతి పాదిల రాజేశ్వరి ఉమ్మడి ఖాతారు మరియు మీలోని నెం. (3) శ్రీ పాదిల మురళికృష్ణ, మరణించిన చట్టబద్ధవారసులు అనగా మీలోని నెం. (1) శ్రీ పాదిల సూర్యనారాయణ నేటి వరకు మరియు సంబంధిత గడువు వరకు.
పైన రిఫర్ చేసిన డిమాండ్ నోటీసులోని ఇతర అన్ని విషయములలో ఎటువంటి మార్పులు లేవు.
సదరు సవరణ నోటీసును పైన తెలిపిన చిరునామాకు, తిరుగు రశీదుతో కూడి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపగా అవి బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. కావున SARFAESI చట్టం 2002లోని నిబంధనలను అనుసరిస్తూ ఈ నోటీసు రూపములో సవరణ నోటీసు యొక్క విషయములను ప్రచురించడమైనది.

ప్రదేశం: హైదరాబాద్ — రీజ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది: 12.05.2026 — కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ తరపున

DCB BANK
డిసిబి బ్యాంక్ లిమిటెడ్,
స్టోన్ పెగ్‌స్టోన్, బంజారా హిల్స్,
హైదరాబాద్, తెలంగాణ - 500 034.

స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సందలి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ డిసిబి బ్యాంక్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకమందారు క్రింద తెలిపిన టాబ్యులర్ ఫారంలో తెలిపిన తేదీలలో రుణగ్రహీతలకు (రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు) డిమాండ్ నోటీసు జారీచేసి నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత రుణ బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైన